క్లుప్తంగా

మౌలిక అంశాలపై పట్టు సాధించాలి



విద్యార్థితో పాఠం చదివిస్తున్న సభ్యులు

కుంటాల: విద్యార్థులు మౌలిక అంశాలైన భాష, గణిత సామర్థ్యాలపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎఫ్ఎల్ఎన్ బృందం సభ్యులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో పరిశీలించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలు, మూల్యాంకనం, మధ్యాహ్న భోజనం, కిచెన్‌గార్డెన్, మన ఊరు–మనబడి అమలు తీరు, పరిశుభ్రతపై అధ్యయనం చేశారు. సర్పంచ్ భోజాబాయి, ఉపసర్పంచ్ కిష్టయ్య, బృందం అధికారులు ప్రతాప్, అశోక్, వర్మ, నర్సయ్య, ఎంఈవో ముత్యం, రవి, ప్రధానోపాధ్యాయుడు ఎల్లన్న పాల్గొన్నారు.

'కంటివెలుగు' పరిశీలన



కంటి పరీక్ష పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

తానూరు: మండలంలోని హిప్నెల్లి గ్రామంలో కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాన్ని సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఇప్పటివరకు కంటిపరీక్షలు చేసుకున్న వారి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎంపీవో మోహన్‌సింగ్, సూపర్‌వైజర్ అబ్దుల్ కాసీం, సిబ్బంది ఉన్నారు.

అగ్నిపథ్‌కు ఎంపిక



యువకుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామానికి బల్గం రవిచంద్ అగ్నిపథ్‌కు ఎంపికయ్యాడు. దీంతో యువకుడిని సోమవారం గ్రామంలో పలువురు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వనిత, రాజేశ్వర్, రమేశ్, రవీందర్ తదితరులు ఉన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్

కడెం: మండల కేంద్రంలోని పెద్దూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. సర్పంచ్ అనూష పలువురు చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం భూమేశ్వర్, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, తదితరులు ఉన్నారు.

కోతల్లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి



మాట్లాడుతున్న మల్లికార్జున్‌రెడ్డి

మామడ: ప్రభుత్వం కోతల్లేకుండా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని బీజేపీ నాయకుడు డా.మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శక్తి కేంద్రం కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.లక్ష రుణమాఫీ అమలు చేయడంతోపాటు ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయుడు మురళీధర్, కొరిపెల్లి లింగారెడ్డి, రమణ, శ్రావణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలు పరిశీలన

కడెం: మండలంలోని పెద్దూర్, కొండుకూర్, కన్నాపూర్ గ్రామాల్లో తెగుళ్లు సోకిన వరి పంటలను సోమవారం ఏఈవో సురేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉల్లికోడు, మొగిపురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.







పార్కింగ్.. పరేషాన్

జిల్లాకేంద్రంలోని పాతబస్టాండ్ దుకాణాల సముదాయం ఎదుట ఉన్న సెంట్రల్ పార్కింగ్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుండడంతో వాహనదారులు దుకాణాల ముందు రోడ్డుపైనే బైక్‌లతోపాటు ఇతర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రాకపోకలు సాగించేందుకు స్థలం ఉండటం లేదని.. ట్రాఫిక్ పోలీసులు సమస్య పరిష్కరించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

సేవాలాల్ జయంతికి తరలిరావాలి

లోకేశ్వరం: నిర్మల్‌లో ఈనెల 24న నిర్వహించే సంత్ సేవాలాల్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం మండలంలోని నర్సింహనగర్ తండా పంచాయతీ ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉత్స వ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ రాజే ందర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామాల బంజారా సోదరులు, మహిళలు, వేడుకకు హాజరవాలని కోరారు. రాజేశ్‌బాబు, బలిరాం, జాదవ్ శ్యాంరావు, రాథోడ్ సురేశ్, చౌహాన్ భగవాన్, కోటేశ్‌బాబు, రమేశ్‌బాబు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కుంటాల: ఈనెల 24న అధికారికంగా నిర్వహి ంచే శ్రీ సంత్ సేవాలాల్ జయంతికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం కుంటాలలో ఉత్స వ కమిటీ ప్రధాన కార్యదర్శి రాథోడ్ రాజేందర్‌నాయక్, నాజన్‌సింగ్ ఆవిష్కరించారు. భైంసా నాయక్ నాజన్‌సింగ్, జిల్లా కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్, దయారాం, అమర్‌సింగ్, ప్రకాశ్ ఉన్నారు.



లోకేశ్వరం: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భైంసాటౌన్: జిల్లాకేంద్రంలో అధికారికంగా నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ రాజేందర్‌నాయక్, నాజంసింగ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలో సోమవారం కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బలిరాం, జ్ఞానేశ్వర్, దయారాం, అమర్‌సింగ్, ప్రకాశ్, తదితరులున్నారు.

అర్హులకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

ఖానాపూర్: అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించాలని కోరుతూ పలువురు మహిళలు సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈసందర్భంగా నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డితోపాటు తహసీల్దార్ రాజమోహన్‌ను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. తాము అర్హులమైనా జాబితా నుంచి తమ పేర్లను అధికారులు తొలగించారన్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామనడంతో మహిళలు వెనుదిరిగారు.



అధికారులతో మాట్లాడుతున్న మహిళలు

వార్డుల్లో సభలు..

ఖానాపూర్: డబుల్‌బెడ్ రూం ఇళ్ల కోసం లబ్ధిదారుల జాబితా ప్రదర్శనపై సోమవారం వార్డు సభలను ఆయా కాలనీల్లో నిర్వహించారు. అర్హుల జాబితాలో పేర్ల సవరణలపై ఈ సభలు జరిగాయని నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 12వార్డులో ప్రత్యేకాధికారులతో జరిగిన గ్రామసభల్లో ప్రదర్శించిన జాబితాలను కాలనీల ప్రజలు పరిశీలించారు. వార్డు సభల్లో ప్రత్యేకాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఊరూరా జెండా ఎగురవేయాలి

ఖానాపూర్: ప్రజాపంథా ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 22న ఊరూరా జెండా ఎగురవేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. సోమవారం పట్టణంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడిలేని సమాజంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పోరాటాలతోనే వ్యవస్థల్ని మార్చి హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజన్న, ఎల్లయ్య, సుదర్శన్, వర్మ, మున్వర్, లక్ష్మన్, మంతు, భగవంత్‌రావు, నాందేవ్, జైతు, కాంతారావు, లక్ష్మి, సుశీల, గంగామణి, తదితరులు ఉన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

ప్రజా ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

కుంటాల: కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం దీనిని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కలీం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఏవో సోమలింగారెడ్డి, డీటీ నరేశ్‌గౌడ్, పశు వైద్యాధికారి ప్రకాశ్, ఎంపీవో రహీం, ఆర్ఐ విజయ్ పాల్గొన్నారు.

ఖాళీగా ఉపసర్పంచ్ స్థానాలు

కుంటాల: మండలంలోని కల్లూర్, కుంటాల, వెంకూర్ గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయని సోమవారం ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీంలు ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలన, ఇతర పనుల నిమిత్తం రెండో సంతకం కోసం గ్రామసభల ఆమోదంతో ఇతర సభ్యులను ఎంపిక చేశామన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

ముథోల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ముథోల్: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దార్ శ్యాంసుందర్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఈవిషయమై పలుమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ముగిసిన బాబాపూర్ జాతర

లక్ష్మణచాంద: మండలంలోని బాబాపూర్‌లో రాజరాజేశ్వర స్వామి జాతర వేడుకలు సోమవారం ముగిశాయి. చివరిరోజు రథోత్సవం నిర్వహించగా సమీపంలోని గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. సర్పంచ్ శ్రీవిద్య, ఆలయ కమిటీ చైర్మన్ సురేశ్ రెడ్డి, ఎస్సై రాహుల్ గైక్వాడ్, తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మణచాంద: ఆలయం వద్ద భక్తులు

భక్తుల సందడి

కుంటాల: మండలంలోని ఓలా శివాలయం, సూర్యపూర్ రాజరాజేశ్వర ఆలయం, కుంటాల మహాదేవుడి ఆలయం, ఉమామహేశ్వర ఆలయాల్లో సోమవారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా కుంటాల ఉమామహేశ్వర ఆలయ హుండీ ఆదాయం లెక్కించారు.

'బూరుగుపల్లి'లో ప్రత్యేక పూజలు

మామడ: మహాశివరాత్రి తర్వాత వచ్చిన తొలి సోమవారం(అమావాస్య) కావడంతో బూరుగుపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి కొనసాగింది. సమీప ప్రాంతాలతోపాటు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల భక్తులు వచ్చి ప్రత్యేక అభిషేకాలు, అన్నపూజలు నిర్వహించారు. సోమావతి అమావాస్యగా పేర్కొనే ఈ పర్వదినాన పరమశివుడిని కొలిస్తే శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

ఈ రోజు

మంత్రి రాక

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామంలో నూతన కేజీబీవీ భవనాన్ని మంగళవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభిస్తారని బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవరావు ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు ఉదయం 10 గంటలకు హాజరవాలని ఆయన కోరారు.

ఎంపీటీసీల సమావేశం

తానూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు మండలంలోని ఎంపీటీసీలకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు సకాలంలో హాజరవాలని కోరారు.

బండ కింది మల్లన్న జాతర

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడలో పురాతన బండ కింది మల్లన్న జాతర మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పెద్ద చెరువు దగ్గర అడవిలో వెలిసిన మల్లన్న ఆలయంలో ఒగ్గువారి పూజల అనంతరం అంబాల కార్యక్రమం, అన్నదానం ఉంటుందన్నారు. సాయంత్రం రేలా రే రేలా సూపర్ సింగర్ రవి, ధూంధాం ఫోక్ సింగర్ తోట లక్ష్మణ్ జబర్దస్త్ ఫేం జితేందర్ ఆధ్వర్యంలో ఆర్కెస్ట్రా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.


ఆర్ఎంఓకు సన్మానం

మామడ: మండలంలోని బూరుగుపల్లి ఆలయం ఆవరణలో సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ వేణుగోపాలకృష్ణను పోలీసులు, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ వైద్యాధికారి అవార్డులను పొందిన వేణుగోపాలకృష్ణ–నీలిమ దంపతులు శివరాత్రిని పురస్కరించుకొని ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్, సిబ్బంది దయాకర్, భీమన్న, అబ్బు, సిద్ధులు ఉన్నారు.

చెక్కులు పంపిణీ

కుంటాల: మండలంలోని అంబకంటి గ్రామంలో పలువురు లబ్ధిదారులకు సోమవారం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రదీప్‌కుమార్, ఎంపీటీసీ సుధాకర్, ఉపసర్పంచ్ ముత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయినాథ్, శ్రీనివాస్, గజ్జారాం, శివ, ఉత్తం తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశానికి హాజరైన సభ్యులు

భైంసా: బాసర మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీపీ సునీతాబాయి అధ్యక్షతన బాసర మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు హాజరైనా.. సభ్యులు పూర్తిస్థాయిలో హాజరలేదు. దీంతో సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. మండలంలో ఆరుగురు ఎంపీటీసీలకు గాను ఐదుగురు, పది మంది సర్పంచ్‌లకు ఐదుగురు మాత్రమే హాజరయ్యారు. ముందుగా ఆయా శాఖల అధికారులు శాఖల అధికారులు తమ చేస్తున్న పనులను వివరించారు. పలువురు సభ్యులు ప్రజాసమస్యలపై అధికారులను నిలదీశారు. వ్యవసాయానికి కోతలు లేని విద్యుత్ అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం పలు చోట్ల పంపిణీ చేయడం లేదని సభ్యులు పేర్కొనగా ఎక్కడో స్పష్టంగా చెబితే చర్యలు తీసుకుంటామని అధికారులు సమాధానమిచ్చారు. అనంతరం బాసర మండలంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలంటూ దేవేందర్ అనే యువకుడు ఎంపీడీవో నాగనాథ్‌కు వినతిపత్రం అందించాడు.

సన్మానం

భైంసారూరల్: ఆదిలాబాద్‌లో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌ను సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సొసైటీల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు సభ్యులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భైంసా పీఏసీఎస్ డైరెక్టర్ చాకెటి లస్మన్న, కుంటాల పాక్స్ డైరెక్టర్ గజ్జారాం, హరిప్రసాద్, రమేశ్ తదితరులు ఉన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	25

– నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : సార్

నారాయణ: వినరో భాగ్యము విష్ణు కథ

ప్రయాణం.. ప్రాణసంకటం



ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

- రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం
- ప్రజలకు తప్పని తిప్పలు

ఖానాపూర్: పట్టణంలో రోడ్డు వైడింగ్(విస్తరణ) పనుల్లో భాగంగా ఎడమ వైపు జరుగుతున్న మరమ్మతులతో కుడి వైపు నుంచి వచ్చే ప్రజలకు ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ఇప్పటికే డ్రెయినేజీ పనులు చేపట్టినా.. రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకపోవడంతో ప్రజలు నానావస్థలు పడుతున్నారు. పలు చోట్ల డ్రెయినేజీ పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనికి తోడు నిత్యం దుమ్ము, ధూళితో ప్రజలు రోడ్డుపై ఊపిరి పీల్చుకునే అవకాశం లేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రోడ్డుపై వెళ్లేవారికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడంతో పాటు వైడింగ్ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా..

అధికారులు వైడింగ్ చేయకుండానే సెంట్రల్ లైటింగ్‌తోపాటు డివైడర్ పనులు చేపట్టడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దీంతో పలువురు వాహనదారులు రోడ్డు మధ్య సెంట్రల్ లైటింగ్ దిమ్మెలు, డివైడర్లను ఢీకొనడంతోపాటు డ్రెయినేజీల్లోకి దూసుకుపోవడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మూడు రోజుల కిందట విద్యుత్ స్తంభాన్ని ఓ ప్రైవేటు బస్సు ఢీకొనడంతో స్తంభం పాక్షికంగా దెబ్బతింది. శనివారం వేకువజామున రోడ్డు కోసం తవ్విన గుంతలోకి ఓ కారు దూసుకుపోయింది. ఇలా రోజు ఏదో రూపంలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

రూ. 15 కోట్లతో వైడింగ్ పనులు..

గతేడాది ఏప్రిల్‌లో రూ.15కోట్లతో ప్రారంభమైన రోడ్డు వైడింగ్ పనులు నేటికీ కనీసం 50 శాతం కూడా పూర్తికాలేదు. వైడింగ్ పనులను మధ్యలో నిలిపేయడంపై ప్రతిపక్ష పార్టీల నేతలు పలుమార్లు అధికారులను నిలదీసినా స్పందన కరువైంది. దీనికి తోడు అదనంగా మరో రూ.రెండు కోట్లతో చేపట్టిన డివైడర్ పనులు సైతం 70శాతం మాత్రమే పూర్తయ్యాయి. మిగతా పనులు పూర్తికాకుండానే మధ్యలో నిలిచిపోయాయి.

శరవేగంగానే పనులు

గతంలో అనివార్య కారణాలతో పనుల్లో జాప్యం జరిగిన మాట వాస్తవమే. ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రస్తుతం పనులు వేగంగానే జరుగుతున్నాయి. దుమ్ముతో ప్రజలు ఇబ్బంది పడకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో రోడ్డుపై నీటిని పడుతున్నాం. త్వరలో పనులు పూర్తయ్యేలా అన్ని చర్యలు చేపడుతాం.

– రత్నాకర్‌రావు, మున్సిపల్ కమిషనర్, ఖానాపూర్

అటెన్షన్ ప్లీజ్.. కంచె ఏర్పాటు చేయరూ?



భైంసారూరల్: మండలంలోని సిరాల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేక ప్రమాదకరంగా మారింది. దీంతో ముప్పు పొంచి ఉంది. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ కంచె ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: రాంబాబు, విద్యుత్ ఏఈ, ఫోన్ 93989 96368

పనులు ప్రారంభం

ముథోల్: మండలంలోని బోరిగాం గ్రామంలో ఉపాధిహామీ పనులను సోమవారం సర్పంచ్ అమృత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జ్యోతి దేవన్న, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఫీల్డ్‌అసిస్టెంట్ దేవన్న, కారోబారి ముత్యం పాల్గొన్నారు.